# పెరిగిన మిరప ధరలు మరియు పెద్దగా మార్పు లేని ప్రత్తి ధరలు

 

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్, వ్యవసాయ ఆర్ధిక శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో నడుస్తున్న నెట్వర్క్ ప్రాజెక్ట్ ఆన్ మార్కెట్ ఇంటలిజెన్స్(NPMI) ప్రాజెక్ట్ వారు వివిధ రకముల పంటల ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్ర ప్రధాన మార్కెట్ ల నుండి 13 సం!! ల నెలవారీ మోడల్ ధరలను తీసుకోని విశ్లేషణ చేయడం జరిగినది . ఈ విశ్లేషణ ఫలితాలు మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి ఖరీఫ్ పంట కోత సమయములో ధర ఏ విధముగా ఉండునో అంచనా వేయడం జరిగినది, దానిని అనుసరించి పంట ధరలు ఈ విధంగాఉండును.

భారతదేశం ప్రపంచంలోని ప్రత్తి ఉత్పత్తి మరియు నూలు ఎగుమతుల్లో ప్రధాన పాత్ర వహిస్తుంది. భారతదేశంలో గుజరాత్ మరియు మహారాష్ట్ర లు మెదటి మరియు రెండవ స్థానాలలో ఉన్నవి తర్వాత మూడవ స్థానంలో తెలంగాణ ఉన్నది. మన తెలుగు రాష్టాలలో ఈ సంవత్సరం ప్రత్తి తెలంగాణ లో 16.89 లక్షల హెక్టార్లలో మరియు ఆంధ్రప్రదేశ్ లో 6. 22 లక్షల హెక్టార్లలో సాగుచేయబడింది. గత సంవత్సరం తెలంగాణ లో 50 లక్షల బేల్స్ మరియు ఆంధ్రప్రదేశ్ లో 27 లక్షల బేల్స్ ఉత్పత్తి జరిగింది. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది విస్తీర్ణం పెరిగిన, ధరలలో ఎ మార్పు ఉండదు . ఈ సంవత్సరం ప్రత్తి ధరలు రూ. 4050 నుండి 4300 వరకు ఉండే అవకాశం గలదు.

భారతదేశంలో మిరప ప్రధానమైన పంట, మిరప ఈ సంవత్సరం తెలంగాణ లో 0.36 లక్షల హెక్టార్లలో మరియు ఆంధ్రప్రదేశ్ లో 1. 066 లక్షల హెక్టార్లలో సాగుచేయబడింది . ఈ సంవత్సరం విస్తీర్ణం తగ్గడం వలన మరియు అంతర్జాతీయంగా డిమాండు ఉన్నందున గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మిరప ధరలు ఎక్కువగా ఉండును. . ఈ సంవత్సరం మిరప ధరలు రూ. 9300 నుండి 9600 వరకు ఉండే అవకాశం గలదు.

**గమనిక:** పైన తెలిపిన ముందస్తు ధరలు గత డేటా మరియు మోడల్ ధరలు ఆధారంగా నిర్ణయించడం జరిగింది. మార్కెట్ ధరలు మరియు ముందస్తు ధరలు పైన తెలిపిన విధంగా ఉండవచ్చును లేదా ఉండకపోవచ్చు.